TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 56 మంగళవారం, మార్చి 24, 2026, పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# మూసీ అభివృద్ధిని ఆపేస్తాం అనకండి

- మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు
- కావాలంటే ఆ ముగ్గురితో ప్రత్యేక కమిటీ
- ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నాం
- మానవ తప్పిదాల వల్లే ఇవాళ అనేక సమస్యలు వస్తున్నాయి
- దూరం తగ్గించేందుకు మూసీపై ఎలివేటెడ్ కారిడార్లు వేస్తాం
- శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవ ంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను బయ టకు తరలిస్తామని తెలిపారు. (సోమవారం) శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహ కరించలేదని ప్రశ్నించారు. కేంద్రం ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్ల తో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్ర ంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులై లోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.అసత్య ప్రచారాలు చేయొద్దు.పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మెట్రో విస్తరి స్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీ పైనా ఆరోపణలు.. అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం.మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా. లేకుండా జరిమానా విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదు.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. సహకరి ంచాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకో వాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండిం చిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను మేం తీసుకురా లేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి.హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు.

## విశాఖ ఉక్కు కంటే పెద్దది

# లక్ష మందికి ఉపాధి



**అనకాపల్లి జిల్లా :** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో సరికొత్త చరిత్రకు పునాది పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం భూమిపూజ చేశారు. ఆర్సెల్లార్ మిట్టల్ మరియు నిప్పన్ స్టీల్ సంయుక్తంగా సుమారు రూ.1.36 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో చేపడుతున్న ఈ మెగా ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కుమారస్వామి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ మరియు ఆర్సెల్లార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్ పాల్గొన్నారు.విశాఖ ఉక్కు కంటే పెద్దది.. లక్ష మందికి ఉపాధిఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. "ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో ఈరోజు కొత్త చరిత్ర సృష్టించబోతున్నాం. ఇది విశాఖ ఉక్కు కర్మాగారం కంటే పెద్ద ఫ్యాక్టరీ. ఏపీ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పే పరిశ్రమ ఇది" అని ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 5,465 ఎకరాల్లో విస్తరించి ఉండే ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుందని ఆయన వెల్లడించారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలను సీఎం ప్రస్తావించారు. "మేం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు వెళ్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో ఇక్కడ భూసేకరణ పూర్తి చేశాం" అని చెప్పారు. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తామని, 2028 డిసెంబర్ నుంచే ఇక్కడ ఉక్కు ఉత్పత్తి ప్రారంభమవుతుందని ప్రకటించారు. భూములిచ్చిన రైతులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మోదీ సహకారం.. పవన్ మద్దతుప్రధాని మోదీ సహకారం వల్లే ఈ భారీ పరిశ్రమ సాధ్యమైందని, అలాగే తాను తలపెట్టిన ప్రతి పనికి బేషరతుగా మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రణాళికాబద్ధంగా పనిచేసిన మంత్రి లోకేష్‌ను ఆయన అభినందించారు. ఇప్పటికే రాష్ట్రం రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించిందని, రాబోయే మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

# పశ్చిమాసియా సంక్షోభంపై

## పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం



**న్యూఢిల్లీ, మార్చి 23:** పశ్చిమాసియాలో (ఇరాన్-ఇజ్రాయెల్) యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో, భారత ప్రధాని నరేంద్ర మోదీ నేడు లోక్‌సభలో కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సంక్షోభం వల్ల భారత్‌పై పడే ప్రభావం, దౌత్యపరమైన వ్యూహాలు, భారత పౌరుల భద్రతపై ఆయన స్పష్టత ఇవ్వనున్నారు. ముడి చమురు ధరల పెరుగుదల, సరఫరాపై ప్రధాని ప్రకటన చేసే అవకాశం ఉంది. శాంతి పునరుద్ధరణకు భారత్ చేస్తున్న కృషి గురించి కూడా ప్రధాని పార్లమెంట్ కు వివరించబోతున్నారు.గత కొద్ది రోజులుగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న దాడుల వల్ల ప్రపంచ శాంతికి విఘాతం కలుగుతోందని భారత్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ప్రతిచర్యగా ఇరాన్ క్షిపణి ప్రయోగాలు పశ్చిమాసియాను మునుపెన్నడూ లేని విధంగా అస్థిరపరిచాయి.యుద్ధం వల్ల ఎవరూ గెలవరని, కేవలం చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని ప్రధాని పునరుద్ఘాటించే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించనున్నారు. ముడి చమురు ధరల పెరుగుదల, సరఫరా గొలుసులో తలెత్తే అంతరాయాలను ఎదుర్కోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని భరోసా ఇవ్వనున్నారు.యుద్ధ బాధితులకు మానవీయ సహాయం అందించే విషయంలో భారత్ తన బాధ్యతను నెరవేరుస్తుందని ప్రధాని స్పష్టం చేయనున్నారు. మరోవైపు, విపక్షాలు చమురు ధరలు పెరిగితే సామాన్యుడిపై పడే భారం గురించి ప్రభుత్వం నుండి స్పష్టత కోరుతున్నాయి. దీనిపై ప్రధాని తన ప్రసంగంలో సమాధానమిచ్చే అవకాశం ఉంది.ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రతినిధిగా, ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత్ ఎటువంటి మధ్యవర్తిత్వం వహించబోతోందనేది అంతర్జాతీయంగా ఆసక్తి రేకెత్తిస్తోంది. పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు భారత్ తన వంతు కృషి చేస్తుందని ప్రధాని మోదీ తన ప్రసంగం ద్వారా ప్రపంచ దేశాలకు సందేశం ఇచ్చే అవకాశం ఉంది.

## 5 రోజులు దాడులు చేయబోమని

# ట్రంప్ కీలక ప్రకటన



**అమెరికా :** ఇరాన్‌పై దాడులకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధిని తెరవాల ంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల గడువుపై వెనక్కి తగ్గారు. రెండ్రోజులుగా ఇరా న్‌తో చర్చలు ఫలవంతంగా జరగడంతో దాడ ులను విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడు లను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటి ంచారు. ఈ నిర్ణయంపై స్పందించిన ఇరాన్ ట్రంప్ భయపడ్డారని ఎద్దేవా చేసింది. తాము ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా ఎలాంటి చర్చలు జరపలేదని స్పష్టంచేసింది. ట్రంప్ నిర్ణయంతో ముడిచమురు ధర అమాంతం పడిపోయింది. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల డెడ్‌లైన్‌ను ట్రంప్ వాయిదా వేశారు.

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు

# హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్, మార్చి 23:** ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్ పార్టీ మారలేదంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో పాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని వారిని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణను ఏప్రిల్ 16వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.2023 ఏడాది చివరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ బరిలో దిగి గెలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీలోని ముఖ్య నేతలంతా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ అసెంబ్లీ స్పీకర్‌ను బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కోరారు. దీనిపై స్పీకర్ విచారణ చేపట్టకపోవడంతో.. వారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ విచారణ జరిపి.. ఎవరూ పార్టీ ఫిరాయింపునకు పాల్పడలేదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫారమ్ తీసుకుని ఎంపీగా దానం నాగేందర్ ఎన్నికల బరిలో దిగారని బీజేపీ ఎమ్మెల్యే పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తీసుకున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలంటూ కోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

## బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం

# అప్రజాస్వామిక చర్య



**ఢిల్లీ, మార్చి 23 :** సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి .తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాగ్రహాన్ని అణిచి వేయలేరని చెప్పుకొచ్చారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానా లకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు.ప్రతిపక్షాలకు ఆ హక్కు లేదా..?బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో సహా సీనియర్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొన్న కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని అభద్రతాభావానికి అద్దంపడుతోందని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రజల సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తోందని ఆగ్రహించారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా..? లేక పోలీస్ బలగాలతో పాలిస్తున్నారా..? అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని హెచ్చరించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగించాలనుకోవడం ప్రభుత్వం భ్రమ మాత్రమేనని చెప్పుకొచ్చారు. అరెస్టులు, లాఠీచార్జీలతో ప్రజాసమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని అణచివేయలేరని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## తమిళనాడులో ఎన్డీయే సీట్ల పంపకాల ఖరారు

# అన్నాడీఎంకేకు 170, బీజేపీకి 27 సీట్లు



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంప కాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమ వారంనాడు పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన కార్య దర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభా గం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకేఅధ్యక్షు డు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నే ట్ర కళగం( ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు.పంపకాలు ఇలా.సీట్ల పంప కాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయి ంచారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది.ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: పీయూష్ గోయల్సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంస్కృతిని స్టాలిన్, ఉదయనిధి అవమానించారని, ప్రజలు కూడా విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికలను తాము స్వీప్ చేస్తామని చెప్పారు.

# రైతు భరోసా ఎగ్గొట్టారు

## పంట బీమా ఎత్తేశారు



**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం శాసనసభలో బడ్జెట్ పై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎకరానికి రూ. 15 వేల పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి, ఇప్పుడు రైతులకు సుమారు రూ. 19 వేల కోట్లు బాకీ పడ్డారని ఆయన మండిపడ్డారు.రైతు భరోసాపై నిలదీతప్రభుత్వం రైతులకు ఇస్తామన్న 'రైతు భరోసా' నిధులపై హరీష్ రావు స్పష్టత కోరారు. "ఎన్నికల ముందు ప్రతి రైతుకు ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. నాట్ల సమయంలో ఇవ్వాల్సిన ఈ నిధులను, ఇప్పుడు పంట కోతల సమయం వచ్చినా ఇవ్వట్లేదు. అసలు మీరు ఎగ్గొట్టిన ఈ రైతు భరోసా నిధులను ఎప్పుడు ఇస్తారో చెప్పాలి" అని డిమాండ్ చేశారు. రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఆయన ఆరోపించారు.పంట బీమాకు మోక్షం ఎప్పుడు?ఈసారి బడ్జెట్‌లో పంట బీమా (జతీశీజూ ×అంబతీఖుఅఎవ) ప్రస్తావనే లేకపోవడంపై హరీష్ రావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "గత బడ్జెట్‌లో ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. ఈ బడ్జెట్‌లో పంటల బీమాను పూర్తిగా ఎత్తేశారు. రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతే ఆదుకునే నాథుడే కరువయ్యారు. రెండున్నరేళ్లుగా గ్యారెంటీ హామీలు ఎందుకు అమలు కావట్లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని నిలదీశారు. ప్రభుత్వం తన తప్పులను సరిదిద్దుకోకుండా, ఆత్మవిమర్శ చేసుకోకుండా కాలం వెళ్లదీస్తోందని విమర్శించారు.

# సామ్రాజ్యవాదం మతోన్మాదం పై పోరాడటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి.

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్**
నియోజకవర్గం మాగనూర్ మండలం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మాగనూరు మండల కేంద్రంలో భగత్ సింగ్ చౌరస్తాలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది ,కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు సీనియర్ నాయకులు భరత్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్ మాట్లాడుతూ నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం వలస పాలనను ఎదిరించి దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపై నిలిపి వీరోచితంగా పోరాడి బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టి, దేశాన్ని విముక్తి చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు భగత్ సింగ్. ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం మూర్ధాబాద్ అని తను ఇచ్చిన నినాదం కోట్లాది మందికి ఎంతో స్ఫూర్తినిచ్చింది. స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపింది. చావును సైతం దిక్కరించిన, అతని ధైర్య సాహసాలు త్యాగం, దేశభక్తి, దృఢ సంకల్పం నేటికీ కూడా భారత ప్రజల మనసుల్లో శిరస్మనీయంగా వెలుగొందుతూ, భగత్సింగ్ అనేక పోరాటాలకు నిత్యం స్ఫూర్తినిస్తూనే ఉన్నాడు. తాము సాగించే పోరాటం కేవలం, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికే కాక, మొత్తం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం అని చెప్పాడు.నేడు ప్రపంచం మీద అమెరికా సామ్రాజ్యవాదం అత్యంత దుర్మార్గంగా,ఏకపక్షంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది. ఆక్రమణలు, దురాక్రమణలకు పాల్పడుతున్నది. ప్రపంచ దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తుంది. ప్రజలు, పసిపిల్లలను సహితం నిర్దాక్షిణ్యంగా హతమారుస్తుంది. ప్రపంచ శాంతికి విఘాతం కల్పిస్తుంది. బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం, తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ, ప్రపంచ ఆదిపత్యం కోసం యుద్ధాలు, విధ్వంసాలకు దిగుతున్న సందర్భంలో నాడు సామ్రాజ్యాధిపత్యం పై పోరాడి వీర మరణం పొందిన, దేశం గర్వించదగ్గ గొప్ప దేశభక్తుడు , సోషలిస్టు విప్లవకారుడు అయిన భగత్ సింగ్ ను దేశంలో స్మరించుకుంటున్నాం. సామ్రాజ్యవాదాన్ని ప్రఘీఘటించి పోరాడిన భగత్ సింగ్ చైతన్య స్ఫూర్తి ఈ దేశానికి అవసరం. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ వలసవాదం పై పోరాడిన చరిత్ర మనది. అలాంటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటస్ఫూర్తిని దేశం మరింత కొనసాగించాల్సిన అవసరం ఉంది.భగత్ సింగ్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట మార్గం కావాలి,బరితెగిస్తున్న అమెరికా ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న, అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తుంది. ఆయా దేశాల అంతరంగిక వ్యవహారా ల్లో అక్రమంగా చొరబడి సంపదల కొల్లగొడుతుంది. మానవ హణనానికి పాల్పడుతుంది. సామ్రాజ్యవాదం అనేది ఎప్పుడు ప్రపంచ వినాశనాన్ని కోరుకుంటుంది. సామ్రాజవాదానికి వ్యాపార మార్కెట్లు కావాలి, తప్ప ప్రపంచ ప్రజల ప్రయోజనాలు కాదని తెలిపారు. భగత్ సింగ్ సామ్రాజ్యవాద ప్రమాదాన్ని గురించి ప్రతి సారి హెచ్చరిస్తూనే ఉండేవాడు. సామ్రాజ్యవాదం అనేది దోపిడీ కుతంత్రాలతో నిండిన భారీ కుట్ర తప్ప, మరొకటి కాదని చెప్పాడు. ఒక మనిషిని, మరొక మనిషి, ఒక దేశాన్ని మరొక దేశం దోచుకునేదే సామ్రాజ్యవాదం. తమ కోర్టులు, చట్టాల ద్వారా అధర్మంగా, హత్యలకు పాల్పడడమే కాదు, సాధారణ ప్రజల పై అత్యాకాండలకు, వినాశనాలకు, యుద్ధాలు వంటి భయంకరమైన నేరాలకు పాల్పడుతుంది అంటాడు. వారి మాటలు లెక్కచేయని అమాయక ప్రజలను నీరాశ్రేయులను కాల్చి చంపేయడానికి వారు ఏ మాత్రం ఆలోచించరు. శాంతి భద్రతల పరిరక్షకులమనే ముసుగులో వారు శాంతిని నాశనం చేస్తారు. అశాంతిని రగిలిస్తారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే కాదు, ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పుడమే తమ అంతిమ లక్ష్యమని భగత్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి, ఒక జాతిని, మరొక జాతి దోపిడి చేయని, వర్గ రహిత సమాజం తమ లక్ష్యం అని ప్రకటించారు. సామ్రాజ్యవాదం, దాని ప్రపంచ ఆదిపత్యం ఏ రూపంలో ఉన్నా,



దానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాడు. సామ్రాజ్యవాదం అనేది ప్రపంచానికి ఎన్నటికైనా అత్యంత ప్రమాదకారిగా మారనుందని భగత్ సింగ్ అప్పుడే ఊహించాడు. నేడు సరిగ్గా అదే జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ పోలీసు లాగా వ్యహరిస్తుంది. అమెరికా ఆంక్షలు ధిక్కరించి, అమెరికా ఆధిపత్యానికి లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న, దేశాలన్నింటిని లక్ష్యంగా చేసుకొని ఆక్రమించుకుంటానని శపథం చేస్తుంది.
అమెరిక మన దేశంపై కూడా అనేక ఆంక్షలు విధిస్తూ, ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది . దేశంపై సుంకాల పేర, వాణిజ్య యుద్ధం సాగిస్తుంది. దేశ ప్రయోజనాలకు తీవ్రంగా నష్టం చేస్తున్న , అమెరికా దుశ్చర్యలపై మోడీ మౌనం వహిస్తున్నాడు. అమెరికా సామ్రాజ్యవాదులతో మిలాఖత్ అయ్యి, దేశ సార్వ బౌమత్వాన్ని అమెరికా కాళ్ళ దగ్గర తాకట్టు బిడుతూ లొంగూ బాటు ప్రదర్శిస్తూన్నారు. సుంకాలు విధిస్తూ దేశానికి తీవ్రనష్టం చేస్తున్నా, దేశం పట్ల అవమానకరంగా వ్యహరిస్తున్నా, ఎదురు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారు దేశ పాలకులు. మన దేశ స్వతంత్ర విదేశాంగ విధానంలో అమెరికా జోక్యం మరింత పెరుగుతుంది. బయటి దేశాలతో వాణిజ్య సంబంధాలు ఎలా ఉండాలో, దౌత్య సంబంధాలు ఎలా కొనసాగించాల నిధి అమెరికా నిర్దేశిస్తుంది. దేశానికి అవసరమైన ఆయిల్ ఎవరి దగ్గర కొనాలో కూడా అమెరికా నిర్దేశించడం సిగ్గుచేటు. బ్రిటీష్ వలసవాదం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన వారసత్వం కలిగిన దేశం అమెరికా ముందు మోకరిల్లడం దేశానికి అవమానకరం. ఈ సందర్భంలో మనకు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి కావాలి ఇప్పుడు.భగత్సింగ్ కోరుకున్నది సామ్యవాద విప్లవం. భారతదేశంలో సోషలిస్టు రాజ్యాల రిపబ్లిక్ ను నిర్మించడమే అతని ధ్యేయం. అతడు అగ్రగామిగా ఉంటూ నడిపించిన విప్లవ సంస్థ పేరు హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్. భగత్ సింగ్ ముందున్న విప్లవకారుల ప్రధాన లక్ష్యం, దేశ స్వాతంత్ర్యం మాత్రమే. కానీ ఆ స్వాతంత్ర్యం ఎలా ఉండాలి, ఎవరిది గా ఉండాలి అనే విషయంలో మిగతా వాళ్ళ కంటే భగత్ సింగ్ కు స్పష్టత ఉంది. బ్రిటీష్ పాలకులకు బదులుగా ఒక భారతీయ పాలకున్ని నియమిస్తే సమస్య పరిష్కారం అయిపోదు. మన సమాజంలో ఆర్థిక సమానత్వం, ఒక మనిషిని, మరో మనిషి దోసుకుంటుండగా నిజంగా మనం స్వాతంత్రాన్ని అనుభవించగలమా ? దేశ స్వాతంత్రం తర్వాత ఏర్పడే ప్రభుత్వం ఎవరిదిగా ఉండాలి. అప్పటి సాంఘిక వ్యవస్థ ఎలా ఉండాలి. ఇటువంటి విషయాల గురించి అస్పష్టత అత్యధికంగా ఉండేది. కానీ భగత్సింగ్ అందరికన్నా ముందుగా ఈ సమస్యలను లేవనెత్తి, సోషలిజాన్ని పార్టీ ధ్యేయంగా ప్రకటించాడు.మన స్వాతంత్ర పోరాటం గమ్యస్థానం వైపు ఒక ముందడుగు మాత్రమేనని, అక్కడే మనం ఆగిపోతే మనం మహాప్రస్థానం అసంపూర్ణమైపోతుందని అతడు చెప్పేవాడు. సాంఘిక ఆర్థిక స్వాతంత్రం లేని రాజకీయ స్వాతంత్రం, కొందరు పలువురిని దోచుకునే స్వాతంత్రం లాగానే ఉంటుంది. దోపిడీ అసమానత్వాల నిర్మూలన అనే సిద్ధాంతం పైన నిర్మితమైన సోషలిస్టు సమాజంలోనే, సోషలిస్టు రాజ్యాధికారం లోనే సర్వతోమకమైన దేశాభివృద్ధి సాధ్యమవుతుంది.భగత్ సింగ్ ను ఉరి తీయుటకు ముందు ఇచ్చిన అంతిమ సందేశంలో, భారత దేశంలో పోరాటం స్వప్రయోజనాల కోసం సామాన్యుల శ్రమను కొద్దిమంది దోపిడీదారులు దోసుకున్నం తకాలం కొనసాగుతుందని అంటాడు. ప్రజలను దోచుకునే దోపిడీదారులు, స్వదేశీ వాళ్ళా,విదేశీ పెట్టుబడిదారులా అనేదానితో నిమిత్తం లేదంటాడు. సామ్యవాదాన్ని ఆయన శాస్త్రీయంగా నిర్వహిస్తూ, పెట్టుబడుదారితనాన్ని, వర్గాధిపత్యాన్ని నిర్మూలించేదే నిజమైన సామ్యవాదమనీ చెబుతాడు. మార్క్సిజాన్ని, వర్గ దృక్పథాన్ని ఆయన పూర్తిగా ఆమోదించాడు.భగత్ సింగ్ సామ్రాజవాదానికి, మతం, మతతత్వ రాజకీయాలకు, దోపిడీకి మాత్రమే మతోన్మాదానికి కూడా వ్యతిరేకి. అతను ఎప్పుడూ తనను నాస్తికుడుగానే భావించాడు. నేను నాస్తికుడు ఎందుకు అయ్యాను అంటూ తాను రాసిన వ్యాసంలో ఈ దేశంలో కులం,మతతత్వం, మతోన్మాదం పట్ల ఆయన ఆలోచనలు స్పష్టం చేస్తాయి. మతం వ్యక్తిగతం, మతతత్వం మన శత్రువు అని ఆయన స్పష్టం చేశాడు. మత విద్వేషంతో రగిలిపోతున్న హంతకులు ఎదుటివాడు వ్యక్తిగతంగా, ఏదో నేరం చేసినందుకు వాడిని చంపడం లేదని, వాడు హిందూ లేదా ముస్లిం లేదా సిక్కు మతాల వారిగా మనుషులను విభజిస్తూ ,ఆ మత కోణంలోనే చంపుతున్నారని వ్యాఖ్యానించారు. నేటి పరిస్థితుల్లో దేశమంటే, మతమే అన్న విధంగా మనుషులను విడగొట్టి, వైషమ్యాలు సృష్టిస్తున్నారు. మతానికి అతీతంగా వ్యవహరించే కొత్తతరం యువత రాబోతున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తిని ముందుగా మానవుడుగా, ఆ తర్వాత భారతీయుడుగా ఆయన గుర్తించాడు. మతం, మూడవిశ్వాసాల నుండి ప్రజలను విముక్తి చేయాల్సిన అవసరాన్ని భగత్ సింగ్ గుర్తించాడు. మతోన్మాదం వలసవాదం కంటే కూడా ప్రమాదకరమైనదని భగత్ సింగ్ చెప్పాడు. కుల సమస్య, అంటరానితనం పాటించడాన్నీ తీవ్రంగా వ్యతిరేకించాడు. పెంపుడు కుక్కను ఒల్లో కూర్చోబెట్టుకుంటాం, కానీ సాటి మనిషినీ ముట్టుకుంటే మహిల పడిపోతాం ఎంత సిగ్గుచేటు. ఈ మాటలు షహిద్ భగత్ సింగ్ అంటరానితనం సమస్యపై రాసిన వ్యాసంలోనివి. మనదేశంలో ఉన్నన్ని దుర్భర పరిస్థితులు ప్రపంచంలో ఏ దేశంలోనూ ఉండవు. కులం పేరుతో వివక్షత పాటించడం, గుల్లలోకి నిరాకరించడ ం,దాడులు, దౌర్జన్యాలు చేయడం నేటికి కూడా పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్నవి. నేడు దేశానికి మతోన్మాదం, మతతత్వ రాజకీయాలు అత్యంత ప్రమాదకరంగా మతోన్మాద దాడి జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం దేశంలోని కార్పోరేట్ ,మతతత్వ వాదులతో జతకట్టి ఈ దేశం మీద జంటగా దాడి చేస్తున్నది. దేశం పేరుతో ద్వేషం , విద్వేషాలు నింపుతున్నారు. ప్రశ్నించడం నేరంగా చూస్తున్నారు. కార్పొరేట్, మతతత్వ రాజకీయాలకి వ్యతిరేకంగా మాట్లాడితే దేహద్రోహ ముద్రలు వేస్తున్నారు. ప్రజల్లో పోరాడే చైతన్యాన్ని అణచివేస్తున్నారు. మతవాద, మితవాద రాజకీయాలతో దేశంలో మతతత్వాన్ని నింపుతున్నారు. దేశ పౌరులుగా నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతతత్వ, మతోన్మాద, కార్పోరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రపంచాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కలసికట్టుగా ఐక్యంగా పోరాడటమే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. సిపిఎం పార్టీ నాయకులు వాకిటి వెంకటయ్య గొల్ల నరేష్ రాఘవేంద్ర పుంజనూర్ మహాదేవ్ మంగలి అశోక్ వాకిటి అంబ్రిస్ సగరం రమేష్ గడ్డం నరసింహులు వాకిటి హనుమంతు మంగలి సూర్య ప్రకాష్ హరిజన్ మారుతి మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు ని కలిసిన 16వ వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని




**మన మహతి. న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా.**మక్తల్ మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు ని సోమవారము ఉదయం మక్తల్ 16వ వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శలంబిన్ ఉమర్, రాశీ నారాయణ, మక్తల్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్, 16వ వార్డు నాయకులు అనంపల్లి రమేష్ ,వల్లంపల్లి గురురాజ్, మందిపాల్ సతీష్, కమిషనర్ ని శాలువాతో సన్మానించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 16వ వార్డ్ లో పలు అభివృద్ధి పనుల గురించి కమిషనర్ వద్ద ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి భరోసా ఇచ్చారు, ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి కృషితో సీసీ రోడ్లు డ్రైనేజీలు, తాగునీటి పైప్ లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈసందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి వార్డు ప్రజలు, స్థానిక నాయకుల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి, స్థానిక వార్డు అభివృద్ధి చేసుకునేందుకు మంత్రి వాకిటి శ్రీహరి కృత నిశ్చయంతో ఉన్నారని, ప్రతి ఒక్కరి తరపున పేరు పేరునా మంత్రి వాకిటి శ్రీహరి కి ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు.

## విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ,విశ్రాంత పీఈటి బి.గోపాలం.**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**



మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలలో 4వ తరగతిలో ప్రవేశం పొందుటకు, ప్రస్తుతము 3వ తరగతి చదువుచున్న బాలబాలికలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న93 మంది బాలబాలికలకు , ఈనెల 31న నారాయణపేట జిల్లా కేంద్రం స్టేడియం గ్రౌండ్లో, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో జరుగు, క్రీడా పాఠశాలలకు సంబంధించిన 9 క్రీడాంశాలయిన(ఎత్తు, బరువు, ఫ్లెక్సబిలిటీ, వర్టికల్ జం ప్, స్టాండింగ్ జంప్ ,6 ం 10 షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, 30 మీ. రన్, 800 మీ. రన్ ) జిల్లాస్థాయి ఎంపికలను పారదర్శికంగా నిర్వహించి, క్రీడా ప్రతిభను, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయాలని జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత పీఈటి బి.గోపాలం కోరినారు. క్రీడా పాఠశాలలకు సంబంధించిన తొమ్మిది క్రీడ అంశాలలో అవగాహన, అనుభవము కలిగిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిడి, పిఈటిల ద్వారా ఎంపికలను నిర్వహించాలని, ప్రతి ఈవెంట్ దగ్గర నారాయణపేట నియోజకవర్గం నుండి ఒకరిని, మక్తల్ నియోజకవర్గం నుండి ఒకరిని, పి డి, పి ఈ టి లను నియమించి ఎంపికలు, పారదర్శకంగా, న్యాయబద్ధంగా జరిగే విధంగా చూడాలని జిల్లా క్రీడల అధికారిని బి.గోపాలం కోరుతున్నారు. అలాగే ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని క్రీడలలో పాల్గొను, బాలబాలికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, కనీస సౌకర్యాలు మంచినీటి వసతి, అక్కడక్కడ నీడ కొరకు , అవసరం అయితే మధ్యాహ్నం భోజనం వసతి కూడా కల్పించాలని బి.గోపాలం విజ్ఞప్తి చేశారు.

## రసాయన శాస్త్రంలో ఎస్.ఆర్.జితేష్ కుమార్ కు పీహెచ్.డీ.



**సంగారెడ్డి, మార్చ్ 23,మన మహతి న్యూస్**
:హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.ఆర్.జితేష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైఫనేటెడ్ విశ్లేషణాత్మక పద్ధతులు, క్యూబీడీ వినియోగించి కోలెసెవెలామ్ హెచ్సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్ లలో కొత్త మలినాల నిర్ధారణ, ధ్రువీకరణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.
ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ పరిశోధన వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నియంత్రణలకు అనుగుణమైన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వెల్లడించారు. ఈ అధ్యయనం, ఉత్పరివర్తన ప్రమాదాలకు సంబంధించిన కీలకమైన భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరిస్తూ, ముఖ్యమైన ఫార్మాస్యూటికల్ మందులలోని నూతన, జన్యువిషపూరిత మలినాలను గుర్తించి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి న్యూజ-మీూ/మీూ, జజ-మీూ, ఖఅస +జ-మీూ వంటి అధునాతన సాంకేతిక పద్ధతులతో పాటు, ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), రూపకల్పన ద్వారా నాణ్యత (క్యూబీడీ) సూత్రాలను ఉపయోగిస్తుందని వివరించారు.ఈ పరిశోధన, సంక్లిష్ట ఔషధ పదార్థాలలో మలినాల నిర్ధారణ కోసం పటిష్టమైన, ధ్రువీకరించిన పరిష్కారాలను అందిస్తూ, ఔషధ నాణ్యత, భద్రతకు గణనీయంగా దోహదపడుతుందన్నారు.డాక్టర్ జితేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము.

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఇచ్చిన పిలుపు మేరకు "చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి వెళ్లకముందే, పార్టీ ఆదేశాల ప్రకారం సిద్ధమవుతున్న నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా బి. కొండయ్య మాట్లాడుతూ ---
"ప్రజల కోసం ఎన్నిసార్లైనా అరెస్టులకు సిద్ధం. ప్రజల కోసం మాపై ఎన్ని కేసులు పెట్టినా వాటిని ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలకు అండగా నిలవడమే బీజేపీ లక్ష్యం" అని స్పష్టం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, ముఖ్యంగా "ఆరు గ్యారెంటీలు" అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజలకు సరైన పరిపాలన అందించడంలో విఫలమైన ఈ




చేతగాని ప్రభుత్వం, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని అన్నారు.
అర్ధరాత్రి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, పోలీస్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.అక్రమంగా అరెస్టు చేయబడిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య, కర్నె స్వామి, బాల్చేడ్ మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ రాశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ పీకే నరసింహ, కౌన్సిలర్ కృష్ణ, టైలర్ నరేందర్, బ్యాటరీ రాజు, లక్ష్మీపతి, అశోక్ తదితరులు ఉన్నారు.ఈ అక్రమ అరెస్టులపై మక్తల్ బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడుతూ, ఇలాంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## డుంగ్రోత్ కిషోర్ నాయక్ కు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ తరపున రాష్ట్ర సెక్రటరీగా 24 వ తారీకు ప్రమాణ స్వీకారం

**సహకరించిన మోహన్ సింగ్ కు ధన్యవాదాలు తెలిపిన కిషోర్**




**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 23మహతి న్యూస్ ప్రతినిధి :-**



వరంగల్ హనుమకొండ జిల్లా వాసి డుంగ్రోతు కిషోర్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరపున రాష్ట్ర సెక్రెటరీగా నాపై నమ్మకంతో నాకు రాష్ట్ర సెక్రెటరీగా ఇచ్చినందుకు మరియు రవీంద్ర భారతిలో రాష్ట్ర సెక్రటరీగా పొందినందుకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి 24 వ తారీకు మార్చి రోజున ముఖ్య అతిథులు ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్, బాలు నాయక్, మురళి నాయక్, మొదలైన ముఖ్య నాయకులు పాల్గొని నూతన కమిటీ ఏర్పాటుకు ప్రమాణ స్వీకారానికి పాల్గొంటున్నారు సంఘ నాయకులకు మోహన్ సింగ్, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన డుంగ్రోత్ కిషోర్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సంఘం కు ఎల్లవేళలా సహకారం అందిస్తానని బంజారా జాతి కోసం రాత్రి పగలు బంజారా సోదరుల కోసం సేవలందిస్తానని మనస్ఫూర్తిగా నా తరపున అందరికీ మరొక్కసారి సహకరించిన సంఘ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్న డుంగ్రోత్ కిషోర్

మన మహతి న్యూస్

మంగళవారం,
మార్చి 24, 2026

manamahatinews.com

# మాగనూర్ లో ఎదురెదురుగా రెండు కార్లు ఢీ.నలుగురికి గాయాలు



**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.మాగనూర్. మండల కేంద్రంలో. సబ్స్టే స్టేషన్ సమీపంలో సోమవారం రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శంషాబాద్, ఆంధ్రప్రదేశ్కు. చెందిన మహేశ్, అశోక్, దుర్గాప్రసాద్ పాటు మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది బాధితులను మెరుగైన చికిత్స నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బడ్జెట్‌లో బీసీలకు 'మొండిచేయి'.. ఈసీఐఎల్ చౌరస్తాలో టీఆర్‌పీ ధ్వజం

- కామారెడ్డి డిక్లరేషన్ హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్
- ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఏమయ్యాయి?: సుదగాని హరి శంకర్ గౌడ్ ప్రశ్న
- 42 శాతం రిజర్వేషన్ల కోసం పనగట్ల చక్రపాణి గౌడ్, సింగం అరుణ్ పటేల్ డిమాండ్





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా /కాప్రా, మార్చి 23**
తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ అంకెల గారడీ తప్ప, బీసీ సామాజిక వర్గాలకు పైసా ప్రయోజనం లేని 'అప్పుల బడ్జెట్' అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ జిల్లా నాయకులు విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు సోమవారం కాప్రా సర్కిల్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తాలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించాయి. ప్లకార్డులు చేతబూని, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో చౌరస్తాను హోరెత్తించారు.

**బీసీలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం:**
ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీలకు ఇచ్చిన 'కామారెడ్డి డిక్లరేషన్' హామీలను బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో బీసీ సంక్షేమానికి ఏడాదికి రూ. 20,000 కోట్లు కేటాయిస్తామని చెప్పి, నేడు ఆ ఊసే ఎత్తకపోవడం బీసీలను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు.

**42 శాతం రిజర్వేషన్లే మా లక్ష్యం:**
జిల్లా అధ్యక్షుడు పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇచ్చే రూ. 2,500లకు, నిరుద్యోగ భృతికి తగిన నిధులు కేటాయించకపోవడం మోసపూరితమన్నారు. ఈ బడ్జెట్ బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని విమర్శించారు.

**ఉద్యమం ఉధృతం చేస్తాం:**
ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి, సవరించిన బడ్జెట్‌లో బీసీలకు న్యాయం చేయాలని జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సింగం అరుణ్ పటేల్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నీరుడు షాలిని, నాయకులు బయ్యా వెంకటేష్, ప్రవీణ్ కుమార్, అంబాల శ్రీనివాస్, అభిరామ్, కమలాకర్, మహేష్ గౌడ్, మచ్చ పాండు గౌడ్, దుర్గ ప్రసాద్, సుల్తానా, మహేందర్ యాదవ్, కృష్ణ కుమార్, బాసీద్, అనిల్, మారుతి శ్రీనివాస్, మురళి, నాగరాజు, నర్సింగ్ రావు, నందం గౌడ్, అనూప్, శ్రీనాథ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ జగదంబ తుల్జా భవాని ఆలయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి: జేపీసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్..



**మన మహతి న్యూస్ పాల్వంచ** పాల్వంచ మండలంలోని కేయస్ పి రోడ్డు భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న శ్రీ జగదంబ తుల్జా భవాని అమ్మవారి 17వ ఆలయ వార్షిక మహోత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ పిలుపునిచ్చారు. సోమవారం జేఏసీ కార్యాలయంలో వైస్ చైర్మన్ బానోతు వీరు నాయక్ ఆలయ వార్షిక మహోత్సవ పత్రికలను విడుదల చేశారు సాధు సంతుల జేఏసీ చైర్మన్ గణేష్ మహారాజ్. తేజావత్ రాములు మహారాజ్ లు ఆహ్వానం పలుకుతూ జిల్లాలో ఉన్న బంజారా సోదరులు వివిధ ఉద్యోగ సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. వచ్చేనెల 4.5.6. తేదీల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త రాములు నాయక్ పేర్కొన్నారు. ఆరో తారీకు పెద్ద ఎత్తున ఆలయం వద్ద అన్నదానము జాతర జరుగుతుందని పేర్కొన్నారు హిందూ సమాజమంతా కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీకో కన్వీనర్ వెంకన్న.బాలు. తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ.

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.**
**సమస్యల పరిష్కారానికి సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ ఆదేశాలు.**





**సంగారెడ్డి,మార్చ్ 23,మన మహతి న్యూస్ :** ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా మధ్యవర్తిత్వం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# జనన--మరణ సర్టిఫికెట్లు జారీ, దోమల నివారణకు తక్షణ చర్యలు కోరుతూ ప్రజావాణిలో వినతి

**- కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ మార్చ్ 23**



కీసర డివిజన్-1 పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు తుడుం శ్రీనివాస్ సోమవారం తర్నాకలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రజల ప్రాధాన్య అవసరాలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావిస్తూ, ముఖ్యంగా జనన, మరణ సర్టిఫికెట్ల జారీ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. గత గ్రామపంచాయతీ రికార్డుల్లో నమోదైన వివరాలను పరిశీలించి, అర్హులైన వారికి త్వరితగతిన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజలు అనేక రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందని ఆయన వివరించారు.అలాగే డివిజన్-1 పరిధిలోని గ్రామాల్లో దోమల సమస్య తీవ్రరూపం దాల్చిందని, దీంతో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ఫాగింగ్, శుభ్రత చర్యలు చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యలను అధికారులు సత్వరంగా పరిష్కరించాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కమిషనర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# కలెక్టరేట్ వద్ద రేపు టీపిటిఎఫ్ నిరసనను విజయవంతం చేయండి: జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

**మన మహతి న్యూస్ టేకులపల్లి**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, విద్యారంగానికి బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలని ప్రధాన డిమాండ్‌తో పాటు ఉపాధ్యాయుల ఇతర సమస్యల పరిష్కారం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రేపు మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కలెక్టరేట్ (ఐడిఓసి) ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు. గంగారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటించడం, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు--డీఏలు విడుదల, రిటైర్డ్ టీచర్ల పెన్షన్ బకాయిల చెల్లింపు, కాంట్రాక్ట్ టీచర్ల రెగ్యులరైజేషన్ వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టి.రామారావు, కె.ఎర్రయ్య, బి.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, కె.బిక్షమయ్య, ఎం.రాంబాబు, కె.రమేష్, బి.శ్రీవాణి, జానయ్య పాల్గొన్నారు.



# పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల తో పెద్దతండ గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వినోద్ రవీందర్ నాయక్






**వరంగల్ జిల్లా మార్చి 23 మహతి న్యూస్ ప్రతినిధి :-**
పెద్ద తండ గ్రామంలో సంగెం మండలం వరంగల్ జిల్లా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కోట లో ఎన్ ఆర్ జీ ఎస్ కింద మంజూరైన రెండు నూతన సీసీ రోడ్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉ ఉప సర్పంచ్ దంపతులు గుగులోత్ వినోద రవీందర్ నాయక్, వీరితో పాటు గ్రామ వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్ద మనుషులు, పి అండ్ ఆర్ గ్రామఇన్స్పెక్టర్, గ్రామస్థులు గ్రామ పంచాయతీ ఇబ్బందులు మహిళలు మొదలైన వారు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం





**సంగారెడ్డి, మార్చి 23, మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఎస్-న్యాబ్, సీసీఎస్, సదాశివపేట పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో భారీ స్థాయిలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు.
సదాశివపేట బైపాస్ రోడ్డులో నిర్వహించిన తనిఖీల్లో సుమారు 2.87 కోట్ల రూపాయల విలువ గల 574 కిలోల ఎండు గంజాయిను పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా 287 ప్యాకెట్ల గంజాయిను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అక్రమ రవాణాకు ఉపయోగించిన కియా సోనేట్ కారు (MH31EC0998) మరియు డీసీఎం వాహనం (MH45AP4313)ను సీజ్ చేశారు.
ఈ కేసులో ముగ్గురు అంతర్రాష్ట్ర రవాణాదారులుపింకు, పప్పు దలాయి, నారాయణ ప్రసాద్ బెహ్రాలను అరెస్ట్ చేశారు. వీరిపై సదాశివపేట పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 151/2026 కింద కేసు నమోదు చేసి, గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు పటాన్ చెర్వు డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో ఈ ఆపరేషన్ జరిగింది. ఇందులో ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సదాశివపేట ఇన్స్పెక్టర్ వెంకటేశ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.
ఈ కేసును విజయవంతంగా ఛేదించిన అధికారులను ఎస్పీ అభినందించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే 8712656777 (ఎస్-న్యాబ్) నంబర్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# గుండ్లసింగారం, కే.యు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు I II, సామాజిక సేవ, ఆరోగ్య అవగాహన శరత్ హాస్పిటల్ డాక్టర్ ఆధ్వర్యంలో

**హనుమకొండ జిల్లా మార్చి 23 మహతి న్యూస్ ప్రతినిధి**

మరియు గ్రామ అభివృద్ధి లక్ష్యాలతో గుండ్లసింగారం గ్రామంలో ఏడు రోజుల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ శిబిరం భాగంగా శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల కోసం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించబడింది. గుండ్లసింగారం గ్రామానికి చెందిన అనేక మంది ప్రజలు పాల్గొని తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించించుకున్నారు. ఈ కార్యక్రమానికి లావుడియా రవి నాయక్, రెండో డివిజన్ కార్పొరేటర్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన అభివృద్ధి అవసరాన్ని వివరించారు. గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి వేణు, సభను ఉద్దేశించి ఎన్ ఎస్ ఎస్ శిబిరం వివరాలను వివరించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు మరియు సమాజ సేవా భావన పెంపొందించడంలో ఈ శిబిరాల ప్రాధాన్యతను ఆయన వివరించారు. మై భారత్ ఉపనిర??కుడు అన్వేష్ ఆధ్వర్యంలో అమరుల జ్ఞాపకార్థం షహీద్ దివస్ పాదయాత్ర (ర్యాలీ) నిర్వహించబడింది. ఈ ర్యాలీలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి మరియు సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. ఈ




సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ ఈ. నారాయణ, విద్యార్థులను ఉద్దేశించి ఎన్ ఎస్ ఎస్ యొక్క ప్రాముఖ్యత, ఎన్ ఎస్ ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు విద్యార్థుల్లో నాయకత్వం, క్రమశిక్షణ, సేవా భావం ఎలా పెంపొందుతాయో వివరించారు. అలాగే కే.యు ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శిబిర నిర్వహణపై స్పష్టమైన సూచనలు ఇచ్చి ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఈ. నారాయణ, (ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త), రవి, (జీ డబలయు ఎమ్ సీ కార్పొరేటర్, గుండ్లసింగారం), కందుకూరి రవి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చి. హెచ్. అన్వేష్ (మై భారత్ డిగ్రీ డైరెక్టర్), ప్రొఫెసర్ ఎన్. రమణ, (ప్రిన్సిపాల్, కేయు సిఈటీ , డా. డి. శైలజ , డా. ఎం. సౌజన్య, (ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు) పాల్గొన్నారు. సమక్షంలో ఈ ప్రారంభ కార్యక్రమం ఘనంగా విజయవంతమై ఎన్ ఎస్ ఎస్ శిబిరానికి అర్ధవంతమైన ఆరంభం లభించింది

# మహబూబాబాద్ జిల్లా మాజీ ఎంపీ అజ్మీర ప్రొఫెసర్ సీతారాం నాయక్ మేడిపల్లి నర్సంపేట భవాని పూజా లో పాల్గొనడం జరిగింది.

**మహబూబాబాద్ జిల్లా మార్చి 23 న్యూస్**

**మేడిపల్లి భవాని సత్తియాడి జాతర**

వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గంలోని మేడిపల్లి గ్రామంలో బంజారా సమాజ కులదేవతలైన సత్తి యాడి భవాని జాతరలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తు న్నాను, అని మహబూబాబాద్ జిల్లా మాజీ ఎంపీ అజ్మీర ప్రొఫెసర్ సీతారాం నాయక్, ఇది నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఈ పవిత్ర సందర్భంలో భారతదేశం అనేక కులాలు, తెగలు, మతాల సమాహారం. ప్రతి వర్గం తమ తమ కులదే వతలు, ఇంటిదేవత లను ఎన్నుకొని పూజించడం ద్వారా సకల కష్టనష్టాల నుండి కుటుంబ రక్షణ, ఐక్యత, శాంతిని ప్రసాదిస్తార నే విశ్వాసం సమాజంలో గాఢంగా ఉంది మరియు తమ ఆచార సంప్ర దాయాలను, ఆధ్యా త్మిక విశ్వాసాలను తరతరాలకు పరిరక్షించుకుంటూ కొనసాగుతుంది. దేవుడు ఒక్కడే అయి నా, భిన్న నా మరూపాలతో, భిన్న భాషల్లో ఏ పేరుతో నపూజించ బడిన, నదులన్నీ సాగరంలో కలిసినట్టు ఒకే పరమా త్మను చేరుతుంది. సింధు నాగరికత కాలం నుంచే ప్రకృతి ఆరాధకులుగా వెలుగొందిన ఆదిమ బంజారాలు, తల్లిదండ్రులను దేవతలుగా భావించి పూజించిన అనంతరం, సప్త భవానీలైన –-– మేరామా, తోళ్జా, మంత్రాళ్, ద్వాళంగర్, హింగ్లా, శీత్లా –-– దేవతలను తమ కులదేవతలుగా స్వీక రించారు. దేశ విదేశాలలో వివిధ పేర్లతో పిలవబడు తున్న బంజారాలో గోత్రానుసారం కుటుంబాలు ఒకరిని తమ ఇంటి దేవతగా పూజిస్తూ, ఆర్థిక స్థితిని బట్టి సంవ త్సరానికి ఒకసారి లేదా వివాహాల ముందు భవానికి మేక పోతను బలి ఇచ్చి, రాత్రంతా





“ఝూమ్రా” పేరుతో భజన నిర్వహించడం మన ప్రత్యేకత. అలాగే మన ఆధ్యాత్మిక గురువులైన హాథిరాం బావాజీ, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వంటి శాఖాహార మహనీ యులను భోగ్ బండారాలతో గౌరవించడం మన సంప్ర దాయం. బ్రహ్మనికి ప్రత్యేక పూజావిధానం లేకుండా ఇంటి యజ మానియే పూజారిగా వ్యవహరించడం మన సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు. అయితే ఇటీవలి కాలంలో కొన్ని ప్రాంతాల్లో మన పూర్వీకుల నుండి వేల సంవత్సరాలు గా వస్తున్న సంప్రదాయాలకు దూరంగా, కొత్త పద్ధతుల పేరుతో అధిక ఆర్థిక భారాన్ని మోస్తూ, యాటలు, మద్యపానం వంటి వాటిపై అధిక వ్యయం జరుగు తుందనే విషయం ఆందోళన కలిగిస్తుంది. ఆధునికతను స్వీకరించడం తప్పు కాదు, కానీ మన మూలాలు, మన సంస్కృతి, మన సంప్రదాయాలను మరవడం మాత్రం సరికాదు. అందువల్ల మనందరం ముఖ్యంగా యువత మన బంజారా ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, సంస్కృతి సంప్రదాయాలను సంరక్షిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. మేడి పల్లి లో స్వయంభువు గా వెలసిన సత్తి యాడి భవాని ప్రదేశం, అనేక సంవత్సరాలుగా చరిత్ర కలిగి ఉన్న ,ఈనాటికి ఆ దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదు. బంజారా భక్తులు అనేక అష్ట కష్టాలను అధిగమిస్తూ, అప్రాంతంకి చేరుకొని జాతర రోజున తమ మొక్కులు చెల్లించుకుంటు న్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తగు చర్యలు తీసుకోనీ మౌలిక సదుపాయాలు కల్పించాలని బంజారా సమాజం కోరుతున్నది. ముఖ్యంగా యువతి యువకులకు ఇచ్చే సందేశం ఏమిటంటే, మన బంజారా సమాజం ముఖ్యంగా యువతీ యువకులు ఉంచుతున్నాను. అంబేద్కర్ పేర్కొన్న విధంగా మన చరిత్రను, సంస్కృతి సంప్రదాయాలను మనమే కాపాడుకోవాలి. మన సంస్కృతి మన గౌరవంమన సంప్రదాయం మన బలం. ఆచార్య సీతారాం నాయక్ మాజీ లోకసభ సభ్యులు మహబూబాబాద్. ఆచార్య సీతారాం నాయక్,మాజీ ఎంపీ

# సక్రమ మార్గంలో విధులు నిర్వహించకుండా దళితుల భూములను అగ్రవర్ణాలకు దోచి పెట్టుటకు సహకరిస్తున్న విఆర్ఓ ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి అని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన!

**- మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**

**- వీఆర్వో ప్రభాకర్ రెడ్డి పై అవినీతి అక్రమాలు నిరూపిస్తా! విధుల నుండి సస్పెండ్ చేస్తారా ? మెహర్ బాబా వాసం!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.24**

గంపలగూడెం మండలం అనుమల లంక గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి కనుమూరు గ్రామంలో విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న సందర్భాల్లో ఆ ఏరియాలో ఉన్న దళితుల పట్ల వివక్షత చూపుతూ వారి అవసరాలను ఆసరాగా చేసుకుని ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను కొందరు అగ్రవర్ణాలకు దోచిపెడుతున్న నేపథ్యంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆశ్రయించిన కొందరు బాధితుల ఫిర్యాదు మేరకు ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తిరువూరు రెవెన్యూ డివిజనల్ మేజిస్ట్రేట్ వారికి ఫిర్యాదు ఇచ్చిన మెహర్ బాబా ఇదే నేపథ్యంలో ఈ మధ్యకాలంలో ఒక దళితుడు అగ్రవర్ణాల మహిళాను లవ్ మ్యారేజ్ చేసుకున్న నేపథ్యంలో వారికి చెందవలసిన భూమిని కూడా అక్రమ మార్గంలో ఆన్లైన్ చేసి తారుమారు చేసిన నేపథ్యంలో అదే తాసిల్దార్ కార్యాలయములో వివాదం జరిగిన పరిస్థితులు లేకపోలేదు అని



మెహర్ బాబా ఆరోపించారు.

అదేవిధంగా ఈ విషయం తాసిల్దారు వీఆర్వో కలిసే చేసి ఉంటారని పలువురు ఆరోపణలు లేకపోలేదు

అదేవిధంగా గతంలో దళితుడు దోమందుల లక్ష్మణ చారి కి ప్రభుత్వము ఇచ్చిన అసైన్డ్ భూమిని ఆయన మరణం తరువాత అగ్రవర్ణాలు ఆక్రమించుకున్న నేపథ్యంలో ఈ భూమి నా పేరు పై ఆన్లైన్ చేయమని వీఆర్వో ని తాసిల్దారును ఆశ్రయించిన దళిత మహిళ మనోహర ఈ నేపథ్యంలో వారు నిర్లక్ష్యం వహించిన తర్వాత కలెక్టర్ వారిని, ఆర్డీవోలను ఆశ్రయించిన నేపథ్యంలో కూడా నిర్లక్ష్యం వహిస్తూ పేద దళితులకు ప్రభుత్వం వారు ఇచ్చిన అసైన్డ్ భూములపై కన్ను పడి పేదవారు డబ్బులు ఇవ్వలేని పరిస్థితుల్లో అదే భూమిని అగ్రవర్ణాల వారికి దోచిపెడితే భారీ అమౌంటును ఇస్తారని దురుద్దేశంతోనే దళితులను పీడిచ్చుకు తింటున్నారని వీఆర్వో ప్రభాకర్ రెడ్డి పై అవినీతి అక్రమాలు నిరూపిస్తే వీధుల నుండి శాశ్వతంగా తొలగిస్తారా చెప్పాలని మెహర్ బాబా ప్రశ్నించారు. కనుమూరు,అనుమల్లంక, ఈ వీఆర్వో ప్రభాకర్ రెడ్డి చేస్తున్న ఏరియాలో రెవెన్యూ డివిజనల్ మేజిస్ట్రేట్ వారు ఎంక్వయిరీ జరిపి ప్రభాకర్ రెడ్డి తాసిల్దార్ వారు బాధితులకు తక్షణమే న్యాయం జరిగాలా వారి భూములను వారుకు ఇచ్చే విధముగా రెవెన్యూ డివిజనల్ మే స్టేట్ వారు చర్యలు తీసుకోవాలని. సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదును ఇచ్చిన మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వాసం

# షాహిద్ భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం

**ఏఐయుకేఎస్.జిల్లా నాయకులు ఆనంద్**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం కాన్ దొడ్డి గ్రామంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ యూద్దోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం. విద్వేషాలు సృష్టించే బీజేపీ నేతలు వాళ్లే దేశభక్తులుగా ప్రచారం చేసుకుంటూ దేశాన్ని దేశ సంపదను పెట్టుబడి దారులకు అమ్మేయడమే వాళ్ళ పనిగా



పెట్టుకున్నారు. ఈ అంశాన్ని బయటికి రాకుండా యువతను, ప్రజలను మత్తు పెట్టడానికి దేశ భక్తి పేరుతో చిచ్చులు పెట్టడం జరుగుతున్నది. ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వాళ్ల భవిష్యత్తుని అంధకారం చేస్తున్నారు. డ్రగ్స్ గంజాయి మద్యం విచ్చలవిడిగా సరఫరా చెయ్యడం వలన ప్రజల బతుకులు చిత్రమవుతున్నాయి. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రేరేపిస్తుంది. యువత షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ వెంకటేష్, కుమ్మరి మల్లప్ప, నక్క తాయప్ప, జి అశోక్, నూకుల నాగేష్, వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏ.కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చాన్ని అందించిన

**- సామాజికవేత్త జర్నలిస్ట్ మెహర్ బాబా - వైసిపి నాయకులు రాంబాబు!**

**- జై భీమ్ సేవాదళం (భారత్)మహిళా అధ్యక్షురాలు భ్రమరాంబ!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.24**

ఆంధ్రప్రదేశ్లో జరిగిన తాజా బదిలీలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమితులై నూతన బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్ ను రెవెన్యూ డివిజనల్ కార్యాలయము నందు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందజేసిన సామాజికవేత్తలు. ఈ సందర్భంగా మెహర్ బాబా మాట్లాడుతూ తిరువూరు రెవెన్యూ డివిజనల్ లో ఉన్నటువంటి మండలాల్లో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నటువంటి అధికారులు నిర్లక్ష్యదారినితో వ్యవహరిస్తున్నారని ఎక్కువగా ఈ నిర్లక్ష్య లోపాలు మండల రెవెన్యూ కార్యాలయాల్లోని జరుగుతున్నాయని మండలాల్లో కొన్ని గ్రామాల్లో విఆర్వోలుగా,ఆర్ ఐ లు విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు మండల గ్రామాల్లో ఉన్న పేద సన్న కారు రైతులను పనులు విషయంపై కార్యాలయానికి వస్తే బాధ్యతగా విధులు నిర్వహించకుండా బాధ్యత రహిత ధోరణితో వ్యవహరిస్తూ వారిని కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారని. అదేవిధంగా తిరువూరు మండల గ్రామాల పరిధిలో ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లే నేరుగా అక్రమ రేషన్ వ్యాపారస్తులకు చేరవేస్తున్నారని అటువంటి వారిపై చర్యలు చేపట్టి డివిజన్లో అవినీతి అక్రమాలకు చోటు లేకుండా చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని కోరారు. ప్రజల పక్షాన అభివృద్ధి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న మా సామాజిక వేతలకు,జర్నలిస్టులకు మీ సహాయ సహకారాలు అందిస్తే మేమంతా మీకు పూర్తిగా సహకరిస్తామని ఈ సందర్భంగా మెహర్ బాబా తెలిపారు.

ఈ కార్యక్రమంలో సామాజిక వేత, జర్నలిస్ట్ మెహర్ బాబా,వైసీపీ నాయకులు రాంబాబు జై భీమ్ సేవాదళం(భారత్)రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భ్రమరాంబ లో పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళాలో లక్ష్మీదేవి పల్లి రైతులు



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి మండలానికి చెందిన రైతులు పాల్గొని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సాంకేతికతలపై శిక్షణ పొందారు. ఈ మేళాలో ఏఓ కరుణామయి, ఏఈఓ పవన్ లత, నవ్య మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావు పుట్టినరోజు నాడు మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన ప్రకృతి ప్రేమికుడు రాజశేఖర్

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

మెదక్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ నాయకుడు రఘునందన్ రావు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రకృతి ప్రేమికుడు కె.ఎన్. రాజశేఖర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిరోజూ మొక్కలు నాటే తన దీక్షలో భాగంగా 2093వ రోజు సందర్భంగా సింగరేణి కార్పొరేట్ ట్రాన్సిట్ హౌస్ ఆవరణలో ఎర్ర మందారం మొక్కను



నాటారుప్రకృతి హరిత దీక్ష గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకుడైన రాజశేఖర్, సింగరేణియన్గా సేవలందిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. 114వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రశంసలు అందుకున్న ఆయన, ఈ సందర్భంగా రఘునందన్ రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన

**తిరువూరు రెవెన్యూ డివిజనల్ (మెజిస్ట్రేట్ )అధికారి - ఏ.కుమార్!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.24** తిరువూరు రెవిన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ.కుమార్ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ని కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు రెవెన్యూ డివిజనల్ అధికారి కి శాలువ కప్పి ఘనముగా సత్కరించారు.

## తిరువూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13 - వార్డు కౌన్సిలర్ ఇనపనూరి చిన్నారికి ఘన సన్మానం

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.24**





వైస్సార్సీపీ లో 5,సంవత్సరాలు పదవీకాలం పూర్తిచేసిన చిన్నారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి 13.వ వార్డు కౌన్సిలర్ వీర వనిత ఇనపనూరు చిన్నారి కి గన సన్మానం

ఒక సాధారణ మహిళ అనగాని వర్గాలకు చెందిన ఆవిడ వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి,యావత్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రోల్ మోడల్ గా నిలిచిన
ఓ సాధారణ మహిళ కు ఘన సన్మానం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం, పార్టీ సిద్ధాంతాల కోసం ' వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల యొక్క త్యాగాల కోసం, తమ కార్యకర్తలు తనపై పెట్టుకున్న నమ్మకం కోసం,తన నాయకుడు నిలబెట్టిన,జెండాకు తల వంపులు రాకూడదని,ఒక దృఢ సంకల్పం కోసం నాయకుడికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని. కూటమి (టీడీపీ,జనసేన, బిజెపి )తమ తోటి కౌన్సిలర్లను భయభ్రాంతులను చేసి దౌర్జన్యంగా,కుట్రలు కుతంత్రాలు చేసి,పదవిని లాక్కున్న,చెదరని భయం,ఒక చూపుతో,వారు గెలిచాము,అనే సంతోషాన్ని కూడా లేకుండా చేసిన ఓ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీమహిళా కు ఘన సన్మానం చేశారు ఈరోజు,యావత్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి నాయకులు,మహిళలు, కార్యకర్తలు,ఈమె స్ఫూర్తిదాయకం కావాలి అంటూ గుర్తు చేసుకున్నారు
రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్నతమైన పదవులు పొందాలని కోరుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.

## గత రెండేళ్ల నుండి కలెక్టర్ - రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తూ - దళిత మహిళ ఎసెండ్ భూమి పై నిర్లక్ష్యం వహిస్తున్న

- వీఆర్వో - ఎమ్మార్వోల పై చర్యలు తీసుకోని!
- దళిత బాధితురాలకు భూమి ఇప్పించాలని!
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విన్నతి ఫిర్యాదు!
- ఇచ్చిన మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి!
- ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.24**

భర్త మరణాంతరం ప్రభుత్వం దళితులకు ఇచ్చిన ఎసెండ్ భూమిని కబ్జా చేసి బలవంతంగా ఆక్రమించుకున్న అగ్రవర్ణాల నుండి భూమిని విడిపించి నా భర్త పేరు పై ఉన్న భూమిని నా పేరు పై ఆన్లైన్ చేయమని ఆవేదన వ్యక్తం చేస్తూ సంవత్సరాలు తరబడి విఆర్ఓ ను తాసిల్దార్ ను ప్రాధేయపడిన బాధితురాలు.25/11/2024 - సంవత్సరంలో కలెక్టర్ వారిని ఆశ్రయిస్తే కలెక్టర్ వారు ఆదేశాలను కూడా త్రోచి పెట్టిన తాసిల్దార్. మరల 12/5/2025 - సంవత్సరంలో తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వారిని ఆశ్రయించిన బాధితురాలు 70.రోజుల టైం లో సమస్యను పరిష్కరించమని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన సమస్య పరిష్కరించకపోగా దళిత



పేదరాలి భూమి భూకబ్జాదారులకు దోచి పెట్టాలని దురుద్దేశంతో విఆర్ఓ, తాసిల్దారులు కలిసి దురుద్దేశంతో పిఓటి అనే నోటీసు జారీ చేసిన తాసిల్దార్ ఈ నేపథ్యంలోనే మరో పర్యాయం మానహకుల పరిరక్షణను ఆశ్రయించిన మహిళ తక్షణమే స్పందించి తాసిల్దారు నిలదీసిన మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా ఎందుకు ఇచ్చారు ? ఏ ఉద్దేశ్యంతో అని ప్రశ్నించి ఇదే విషయాన్ని మరో పర్యాయం కలెక్టర్,రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన మెహర్ బాబా ఆ నేపథ్యంలో నోటీసులు ఇరు వర్గాలకు జారీ చేసిన అనంతరం దానిలో సరైన గ్రూపులు చూపించకపోతే పూర్వపురాలు పరిశీలించి ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ ప్రభుత్వ భూమిని భర్త ను కోల్పోయిన దళితురాలికి ఇవ్వాల్సి ఉండగా జడ్జిమెంట్ ఇవ్వవలసిన సమయంలో జడ్జిమెంట్ ఇవ్వకుండా దురుద్దేశంతో భూ కబ్జాదారులకు భూముని దోచి పెట్టాలని దురుద్దేశంతో నే వీఆర్వో,తాసిల్దారులు కలిసి దళిత మహిళ మనోహరను కాంప్రమైజ్ అవ్వండి లేకుంటే నీకు ఎంత కావాలో చెప్పు ఇప్పిస్తా లేదంటే సగం భూమి నీకు సగం భూమి కబ్జాదారునికి ఇస్తాము అని బాధితురాలు ను భయపెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ మానసికంగా కృంగదీస్తున్న సమయములో మరో పర్యాయం మానవ హక్కుల పరిరక్షణను ఆశ్రయించిన నేపథ్యంలో ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని కలిసి ఈ విషయాన్ని పరిశీలన చేసి తక్షణమే దళిత పేదరాలు,భర్త తోడు లేని వితంతువురాలు పేరుపై ఆన్లైన్ చేసి ఆ భూమిని రిసర్వే చేసి బాధితురాలకు అప్పగించాలని కోరిన మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వాసం.

## అతివేగం, నిర్లక్ష్యం కారణంగా ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు.

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**




మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చెత్త లారీ డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగా ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు.
పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామానికి చెందిన రవీందర్ (54) తన ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కీసర ఔటర్ రింగ్ రోడ్ సమీపానికి చేరుకోగానే వెనుక నుండి అతివేగంగా వచ్చిన చెత్త లారీ ఆయనను బలంగా ఢీకొట్టింది.ప్రమాద తీవ్రతకు రవీందర్ లారీ వెనుక టైర్ల కింద పడిపోవడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ దృశ్యం అక్కడున్న వారిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ప్రమాదం అనంతరం లారీ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పరారైనట్లు సమాచారం. సమాచారం అందుకున్న కీసర పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.
మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రాథమికంగా అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు పేర్కొన్నారు...

## జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి.

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**

సోమవారం శామీర్ పేట్ మండలంలోని హాకీంపేట్ లోని తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్ష వ్రాయడాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ఉన్నాయా అని జిల్లా విద్యా శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం ఎంత మంది పరీక్ష వ్రాసే విద్యార్థులు ఉన్నారని, అందులో





గైరుహాజరు ఎంతమంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ కుమారి, శామీర్ పేట్ మండల తహసీల్దారు సుచరిత, తదితరులు పాల్గొన్నారు....

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు.



**మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా కీసర మహతి న్యూస్ ప్రతినిధి :-**

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతిలతో కలిసి కలెక్టరు (163) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (58) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు.




ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

## గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధికి భద్రగిరి మార్ట్ : కలెక్టర్ అంకిత్










**మన మహతి న్యూస్ భద్రాచలం** ఆదివాసి ఎస్‌హెచ్‌జి మహిళలు, చిన్న తరహా పరిశ్రమల మహిళలు, గిరిజన రైతులకు భద్రగిరి మార్ట్ ద్వారా మధ్య దళారులు లేకుండా నేరుగా సరుకులు విక్రయించే అవకాశం కల్పించడం ఆనందదాయకమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత అన్నారు.సోమవారం భద్రాచలం పట్టణంలోని భద్రగిరి మార్ట్‌ను ఐటీడీఏ పీవో బి. రాహుల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మార్ట్‌లోని నిత్యవసర, ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలించి, గిరిజన రైతులు, మహిళలు నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ వ్యాపారాన్ని విస్తరించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా ఈ మార్ట్‌ను సందర్శించి కల్తీ లేని ఉత్పత్తులను కొనుగోలు చేసి గిరిజన మహిళలకు సహకరించాలని కోరారు.మార్ట్‌లో ఇప్పపువ్వ లడ్డులు, బర్ఫీ, చాక్లెట్లు, కరక్కాయ పౌడర్, కారంపొడి, తేనె, మిల్లెట్ బిస్కెట్లు, గానుగ నూనెలు, బియ్యం, పప్పుదినుసులు, బొబ్బర్లు, నువ్వులు, కొర్రలు, సజ్జలు వంటి వివిధ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, పీవీటీజి అధికారి గన్యా, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏసీఎంఓ రమేష్, డీఈ హరీష్, ఏవో రాంబాబు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, ధనియాల వెంకటేశ్వర్లు, జిసిసి మేనేజర్ జయరాజ్, ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.

## 'పెన్షనర్ల సమస్యల సాధనకై నిరంతరం కృషి'

**కోదాడ, మార్చి 23 :** విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన రావెళ్ల సీతారామయ్యకు కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అభినందన సభ నిర్వహించారు. యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిథిగా డాక్టర్ జాస్తి సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. సీతారామయ్య కేవలం నాయకుడిగానే కాకుండా పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి, సంఘానికి మధ్య సమన్వయకర్తగా ఒక గొప్ప రూపశిల్పిగా కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ పెన్షనర్ల శ్రేయస్సు కోసం వారి హక్కుల సాధనకు తన శక్తి మేరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు.
ఈ సందర్భంగా సీతారామయ్య దంపతులను జిల్లా, వివిధ



మండలాల శాఖల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షుడు వి.జానయ్య, ఉపాధ్యక్షులు యస్దాని, భ్రమరాంబ, సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి హాజీ నాయక్, బాలేమియా, నీరజ, మణిరాం, శంబయ్య, తిరపమ్మ, పొనగండ్ల చిన వీరారెడ్డి, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com